Happy Work Anniversary. 1St Year

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 27 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 27 Februry 2025 PAGES : 8 PRICE : 5/-

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

# ఎన్నికల ఫైటింగ్‌కు రెడీ

- రేపు ఎమ్మెల్సీ ఎన్నికలు..
- సజావుగా ఎన్నికలు నిర్వహణకు చర్యలు
- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు
- చేతులెత్తేసిన వైసీపీ.. టీడీపీకి పోటీ ఎవరంటే..



**అమరావతి**

: శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎంఎల్ సి తో పాటు కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించేందుకు అధికారు అన్ని చర్యలు తీసుకున్నారు. ఎన్నికల పోలింగ్ ను ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా సజావుగా నిర్వహించాలని పాడేరు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక తలారిసింగి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన నాలుగు జోన్ల, రూట్ల అధికారులు సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు జారీ చేసారు. ప్రిసైడింగ్ అధికారులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి అనుమాన నివృత్తి చేసారు. ఎటువంటి అనుమానాలకైనా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది హాజరు, రిజర్వ్ సిబ్బంది హాజరు, బస్సులను పరిశీలించారు. సాయంత్రంలోగా - మిగతా3లో



## కేఆర్ఎంబీ సమావేశానికి
# ఏపీ గైర్హాజరు


- స్పందించిన తెలంగాణ అధికారి రాహుల్ బొజ్జా
- రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయం
- ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదన్న రాహుల్ బొజ్జా
- తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపించాలన్న రాహుల్ బొజ్జా

**అమరావతి**

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) - మిగతా3లో

## దోషులైన నేతలపై జీవిత కాల నిషేధం

- జీవితకాల నిషేధం అవసరంలేదు.. ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుంది
- దోషులుగా తేలిన నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- రాజకీయ నాయకులపై జీవిత కాల నిషేధం చాలా కఠినమైనది
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఆరేళ్ల నిషేధం సరిపోతుందని సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం





## 'నాపై కేసులన్నీ ఆరోపణలే'
### కృష్ణలంక పోలీస్ స్టేషన్ నుంచి వంశీని జీజీహెచ్‌కి

**విజయవాడ**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రెండో రోజు కస్టడీ ముగిసింది. ఐదు గంటల పాటు ఆయనను పోలీసులు విచారించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ నుంచి వంశీని జీజీహెచ్‌కి పోలీసులు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం మళ్లీ తిరిగి జైలుకు తరలించనున్నారు. విచారణలో భాగంగా వంశీని 20 ప్రశ్నలను పోలీసులు అడిగారు. తనపై ఉన్న కేసులు తప్పుడువేనని వంశీ చెప్పినట్లు సమాచారం. తనపై కేసులు అన్ని ఆరోపణలేనని.. కేసులు ఎందుకు పెడుతున్నారో అందరికీ తెలిసిందేనని చెప్పినట్లు తెలిసింది. కాగా, వంశీ రిమాండ్‌ను మరో 14 రోజుల పాటు - మిగతా3లో

## తమిళంలో మాట్లాడలేకపోతున్నా.. క్షమించండి

- 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచింది
- చాలా ఏళ్ల తర్వాత అంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం
- మహారాష్ట్ర, హరియాణా, దిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారు
- 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం



## వర్క్ ఫ్రమ్ హెూమ్ కల్చర్
# మరింత విస్తరణ

- ప్రతి రంగంలోనూ కొత్తకొత్త ఆలోచనలతో ముందుకెళ్తోంది.
- ఏపీ ప్రభుత్వం సెన్సేషనల్ డెసిషన్..
- ఆ పని విధానంపై సర్వే..
- "స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ" లక్ష్యంగా దూసుకెళ్తోంది
- పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది
- ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రతి రంగంలోనూ కొత్తకొత్త ఆలోచనలతో ముందుకెళ్తోంది. "స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ" లక్ష్యంగా దూసుకెళ్తోంది. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. ప్రతి ఒక్కరికీ ఏదో ఓ మంచి చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో వర్క్ ఫ్రమ్ హెూమ్ కల్చర్ మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు వర్క్ ఫ్రమ్ హెూమ్‌కు సంబంధించి తాజాగా సర్వే చేపట్టింది. ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సేకరిస్తున్నారు. టెక్నికల్ స్కిల్స్, విద్యార్హతలు సహా ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించిన వివరాలనూ తెలుసుకుంటున్నారు. అలాగే - మిగతా3లో



## మోదీ-జిన్‌పింగ్ కజాన్ భేటీ
## తర్వాతే ఇరు దేశాల సంబంధాలు మెరుగు

- ఇరు దేశాలు పలు అంశాలపై ఓ అవగాహనకు వచ్చేందుకు ఉపయోగపడింది
- 'అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ కజాన్‌లో భేటీ తర్వాత నుంచి నాటి నుంచి ఇరు పక్షాలు చర్చల్లో అంగీకారానికి వచ్చిన అంశాలను బలంగా అమలు చేస్తున్నాయి
- వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుగుతున్నాయి
- చాలా అంశాల్లో సమష్టిగా అవగాహనకు వచ్చాం"
- చైనా దౌత్యవేత్త

## బెంగళూరు మహానగరంలో నీటికి కటకట



- కొత్త బోర్లు వేయడం కుదరదు!
- బెంగళూరులో వరుసగా మూడో ఏడాది నీటి ఎద్దడి
- ఈసారి వేసవి రాకముందే పడిపోయిన భూగర్భ జలాలు
- రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఐఎస్సీ శాస్త్రవేత్తలు

# ఎన్నికల ఫైటింగ్‌కు రెడీ..

-మొదటిపేజీ తరువాయి

సబంధిత పోలింగ్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది చేరుకోవాలని, బుధవారం ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఓటరు వద్ద గల ఫోటో గుర్తింపు కార్డు పరిశీలించాకనే బ్యాలెట్ పేపర్ అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కే. పద్మలత, జోనల్ అధికారులు, రూట్ అధికారులు, పోలింగ్ నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల ఫైటింగ్‌కు రెడీ..**

చేతులెత్తేసిన వైసీపీ.. టీడీపీకి పోటీ ఎవరంటే..

ఏపీలో కృష్ణా గుంటూరు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఎన్నికల నిర్వహణకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నం నోబుల్ కళాశాల నుంచి ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు అధికారులు పంపుతున్నారు. నోబుల్ కాలేజీ నుంచి అవనిగడ్డ, మచిలీపట్నం పెడన నియోజకవర్గాలకు ఎన్నికల సామాగ్రిని తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. నోబుల్ కాలేజీ వద్ద పోలీసులకు ఆ శాఖ ఉన్నతాధికారులు ఎన్నికల డ్యూటీలు వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలకు కూడా ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు అధికారులు పటిష్ట బందోబస్తు నడుమ తరలిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామకు ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణి చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది నందిగామ ఆర్డివో కార్యాలయకు చేరుకుంది. నందిగామ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. నందిగామ నియోజకవర్గంలో 12 బూత్‌లు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 10 బూత్‌లు ఏర్పటు చేశారు. నందిగామ నియోజకవర్గంలో 12 బూత్‌లలో 8,958 ఓటర్లు తమ ఓటు హక్కును వినిమెగించుకోనున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో మొత్తం 10 బూత్‌లలో 6,975



ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పటు చేశారు. కాగా ఈ నెల 27న (గురువారం) జరిగే రెండు పట్టభద్రులు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నాం. గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు, విశాఖ-విజయనగరం, శ్రీకాకుళం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరగనుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో మొత్తం 6,62,100 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 60 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 939 పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రుల నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 10 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 22,493 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దీని కోసం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 123 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. కొత్త జిల్లాల ప్రాతిపదికన మొత్తం 17 జిల్లాల్లో పోలింగ్ కేంద్రాలు విస్తరించి ఉన్నాయి. పోలింగ్ కోసం 8,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశాం' అని వివేక్ యాదవ్ తెలిపారు. కూటమి అభ్యర్థులకు మద్దతు.. పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వనున్నట్లు నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్య ఓట్లు వేయాలి. ఇప్పటికే డీఎస్సీ ప్రక్రియ చేపట్టారు. రెండేళ్లుగా ఆగిపోయిన కానిస్టేబుళ్ల దేహధారుఢ్య పరీక్షలు నిర్వహించారు. నిరుద్యోగులు, యువతకు కూటమి ప్రభుత్వంలోనే మేలు జరుగుతుంది' అని సిద్దిక్ అన్నారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ఘట్టం మంగళవారంతో ముగిసింది. ఎలాంటి కవ్వింపులు, దూషణలు, ఆరోపణాస్త్రాలు లేకుండా పట్టభద్రులు హుందాగా వ్యవహరించారు.

# 'ప్రధాన ప్రతిపక్ష గుర్తింపుపై చంద్రబాబు సర్కార్ నిరంకుశ వైఖరి'


**తాడేపల్లి:** ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుతూ అసెంబ్లీలో అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపునే ఇవ్వకుండా, ప్రశ్నించే గొంతు వినిపించకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అంటే ఏదో రాజకీయపరమైన హోదాగా కూటమి పార్టీలు విషప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అనేది ఒక బాధ్యత, దీనివల్ల అసెంబ్లీలో ఎక్కువ సమయం ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ఉండే అవకాశం వైఎస్సార్‌సీపీకి దక్కుతుందన్నారు. దీనిని కూడా వక్రీకరించడం దుర్మార్గమన్నారు.

ఇంకా ఆయన ఏమన్నారంటే..

ఏపీ అసెంబ్లీలో నాలుగు పార్టీలు ఉంటే, దానిలో మూడు పార్టీలు ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నాయి. మిగిలిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాల్సి ఉంది. పార్లమెంట్ చట్టం 1977 ప్రకారం సభలో సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధాన ప్రతిపక్షంను గుర్తించాలి. కూటమి ప్రభుత్వం దీనిని ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును వైఎస్సార్‌సీపీ కోరుతుంటే దీనిని రాజకీయం చేయడం దుర్మార్గం. దీనిపై కూటమి పార్టీలు చేస్తున్న ఈ విమర్శలను చూసి ప్రజాస్వామికవాదులే ఆశ్చర్యపోతున్నారు.

**ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా అడ్డుకుంటున్నారు**

తొమ్మిది నెలల కూటమి పాలనపై ఇప్పటికే ప్రజల నుంచి




పెద్ద ఎత్తున వ్యతిరేకత ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎక్కడా నెరవేర్చడం లేదు. మరోవైపు గ్రూప్-2 నిరుద్యోగులు, మిర్చి రైతులు, విద్యుత్ చార్జీల భారాన్ని మోయలేని ప్రజలు బాహాటంగానే ప్రభుత్వం మీద తమ నిరసనను తెలియచేస్తున్నారు. వీటన్నింటినీ ప్రజల పక్షాన ఎక్కడ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగడుతుందోననే భయంతోనే కూటమి ప్రభుత్వం ఉంది. న్యాయంగా వైఎస్సార్‌సీపీకి దక్కాల్సిన ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును దూరం చేస్తూ, ప్రజా సమస్యలపై ఎక్కడ వైఎస్సార్‌సీపీ తమను ప్రశ్నిస్తుందోనని కంగారుపడుతోంది. ప్రతిపక్షంగా అడిగే ప్రశ్నలకు అసెంబ్లీలో సమాధానం చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో కూటమి ప్రభుత్వం ఉంది. తమ పాలనా వైఫల్యాలను ప్రజాగొంతుకగా వైఎస్సార్‌సీపీ సభలో వినిపిస్తే తట్టుకోలేమనే ఉద్దేశంతోనే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును నిరాకరిస్తున్నారు.

**ప్రధాన ప్రతిపక్షంగా శాసనమండలిలో పోరాడుతున్నాం**

శాసనమండలిలో ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షంగా వైఎస్సార్‌సీపీ అనేక ప్రజా సమస్యలపై మాట్లాడుతోంది. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు ఉండటం వల్ల వైఎస్సార్‌సీపీ సభ్యులకు ఎక్కువ సమయం లభిస్తోంది. తాజాగా వైస్ చాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై ప్రభుత్వాన్ని నిలదీయడంతో సమాధానం చెప్పలేక కూటమి ప్రభుత్వం కంగారు పడింది. గవర్నర్ ప్రసంగంలో మాట్లాడించిన మాటలు, చెప్పించిన అబద్ధాలపై నిలదీయడంతో అధికారపక్షం నీళ్ళు నమిలింది. తమ తప్పులను ఒప్పుకోవాల్సిన పరిస్థితిలో పడింది. ప్రజాస్వామ్యంలో అధికారపక్షానికి ఎంత బాధ్యత ఉంటుందో, ప్రధాన ప్రతిపక్షంకు అంతకంటే ఎక్కువ బాధ్యత ఉంటుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెలుగుదేశానికి ప్రతిపక్షంగా చట్టసభల్లో మాట్లాడేందుకు ఎంతో సమయం లభించింది. సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చలు జరిగితే వాటిని అర్థమవంతమైనవని అంటారా? ప్రధాన ప్రతిపక్షంగా ప్రశ్నించే వాటికి ధీటుగా సమాధానం చెప్పగలిగితేనే కూటమి ప్రభుత్వ పాలనా సామర్థ్యం ప్రజలకు తెలుస్తుంది. ఇటువంటి సంప్రదాయాలకు తిలోదకాలు ఇస్తూ, అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపే లేకుండా, ప్రశ్నించేవారే లేకుండా ఏకపక్షంగా పాలనను సాగించాలని అనుకోవడం నిరంకుశత్వం అవుతుంది. సంఖ్యాబలం రీత్యా మాకే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు వస్తుందంటే, జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాలి.

# జీవీరెడ్డి బాటలో మరింత మంది...?

**విజయవాడ :** టీడీపీ అధిష్టానంపై కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారా? ధిక్కార స్వరం వినిపించే సమయం కోసం ఎదురు చూపుల్లో ఉన్నారా? ఆ ప్రభావమే జీవీ రెడ్డి రాజీనామాతో బహిర్గతమైందా? వైసీపీ దారిలో టీడీపీ వెళ్తుందని కార్యకర్తల కామెంట్స్ వెనుక అసలు కారణం ఏమిటి? పాలన తప్ప కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న విమర్శలలో వాస్తవమెంతఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ అధికారంలో లేని సమయంలో వైసీపీ తన విమర్శలతో ముచ్చెమటలు పట్టించిన వారిలో జీవీ రెడ్డి ఒకరు. జీవీరెడ్డి లైన్ దాటకుండా విమర్శలు గుప్పిస్తారని, అదే ఆయనకు పార్టీలో సుస్థిర స్థానం కల్పించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకే సీఎం చంద్రబాబు కూడా జీవీరెడ్డికి ప్రాధాన్యత కల్పిస్తూ, ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా నియమింపజేశారు. అలా భాధ్యతలు స్వీకరించారో లేదో ఛైర్మన్ స్థాయిలో ఆయన పూర్తి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో ఎండీగా ఉన్న దినేష్ ఐఏఎస్ కు జీవీ రెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్. అందుకే నిరంతరం ఏపీ ఫైబర్ నెట్ వార్తల్లో నిలుస్తూ వచ్చింది.ఆ విభేధాల కారణంగానే జీవీ రెడ్డి రాజీనామా చేశారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ ఇక్కడ అందరికీ వస్తున్న ఏకైక డౌట్ ఒక్కటేనట. ఏపీ ఫైబర్ నెట్ లో వివాదం ఉంటే, చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి. కానీ ఏకంగా టీడీపీ సభ్యత్వానికి కూడా జీవీ రాజీనామా చేయడమే సంచలనంగా మారింది. ఇదే టీడీపీకి పెద్ద మైనస్ అయిందని విశ్లేషకుల అభిప్రాయం. జీవీ రాజీనామా చేసిన వెంటనే వైసీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుందని అందరూ భావించారు. కానీ ఇక్కడ అంతా వ్యతిరేకంగా సాగింది. టీడీపీకి కరడుగట్టిన సైనికులు సోషల్ మీడియాలో మంచి పని చేశారు జీవీ రెడ్డి అన్నా అంటూ మారుమ్రోగించారు. అంతేకాదు టీడీపీకి వైసీపీ గతేనంటూ సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్ వెనుక పెద్ద కారణమే ఉందట.రెడ్డి లాంటి నిజాయితీ పరుడైన నాయకుడికి పార్టీ అండగా ఉండలేదన్నది కార్యకర్తల మనోగతం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు తీరున జీవీ రాజీనామాతో అధిష్టానం అలర్ట్ అయినా అప్పటికే జరిగే నష్టం జరిగిందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎండీ దినేష్ ను బదిలీ చేసినప్పటికీ, ఇదే పని ముందే చేసి ఉంటే జీవీ రాజీనామా ఉండదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక టీడీపీ అధిష్టానం కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, వైసీపీ దారిలో నడుస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శిస్తున్నారుపార్టీ క్యాడర్ పట్టించుకోకనే వైసీపీకి 11 సీట్లు దక్కాయన్న విషయాన్ని జగన్ ఆలస్యంగా గుర్తించారని, అధికారంలో ఉన్న టీడీపీ మాత్రం నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని లేకుంటే పెను ప్రమాదమే పొంచి ఉందన్న టాక్ నడుస్తోంది. పాలన ఒక్కటే కాదు, పార్టీని కాపాడుకోవాలని టీడీపీ అధిష్టానానికి క్యాడర్ సూచిస్తోంది. జీవీ రాజీనామా పెద్ద మైనస్ గా పేర్కొంటున్న తెలుగు తమ్ముళ్లు, ఇప్పటికైనా అధిష్టానంపై సోషల్ మీడియా వేదికగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. మరి క్యాడర్ ను నచ్చజెప్పుకొనే ప్రయత్నాలు టీడీపీ అధిష్టానం చేస్తుందా? లేక సైలెంట్ గా జరిగే పరిణామాలను చూస్తూ ఉంటుందా అన్నది ముస్ముందు తెలియాల్సి ఉంది.

## వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ మరింత విస్తరణ

-మొదటిపేజీ తరువాయి

వారికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలపై ఆసక్తి ఉందా, లేదా? అనే అంశాలనూ ఆరా తీస్తున్నారు. ఇప్పటికే వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉన్నవారి వివరాలు సైతం సేకరిస్తున్నారు. వారికి ఉన్న ఇబ్బందులు ఏంటి?, వర్క్ ఫ్రమ్ హోమ్‌లో వచ్చే సమస్యలు ఏంటి? అనే అంశాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు సైతం ఏపీ సర్కార్ సిద్ధం అవుతోంది. ఒకే ప్రాంతంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న 20 నుంచి 25 మందికి కలిపి సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రైవేటు భవనాలు అందుబాటులో ఉన్నాయా, లేదా? అనే అంశాన్నీ పరిశీలిస్తోంది. కాగా, మార్చి 10 వరకూ సర్వే చేసి అనంతరం డేటాను ప్రభుత్వానికి పంపనున్నారు ఉద్యోగులు. సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత రాష్ట్ర యువతకు మరిన్ని వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు సర్కార్ కృషి చేయనుంది. సర్వే అనంతరం ప్రముఖ కంపెనీలతో సమావేశమై వర్క్ ఫ్రమ్ హోమ్ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రచించనుంది. ఈ మేరకు బ్రాండ్ బ్యాండ్ కనెక్టివిటీ, స్పీడ్ ఇంటర్నెట్, తగిన వసతి కల్పనపైనా దృష్టి సారిస్తోంది. సర్వే తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ మంది ఆసక్తి చూపితే ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

## కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు...

-మొదటిపేజీ తరువాయి

అనిల్ కుమార్ పాల్గొన్నారు. నేటి సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంపై రాహుల్ బొజ్జా స్పందించారు. సమావేశం ఏర్పాటు చేస్తే ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే హాజరు కాలేదని ఆరోపించారు. తన వాదనలను రికార్డు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరగా, తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

## 'నాపై కేసులన్నీ ఆరోపణలే'

-మొదటిపేజీ తరువాయి

పొడిగిస్తూ ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. టీడీపీ కార్యాలయంలో పనిచేసే సత్యవర్ధన్‌ను బెదిరించి, కిడ్నాప్ చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో వంశీకి జ్యుడీషియల్ రిమాండ్ ముగిసింది. దీంతో వంశీతో పాటు మరో నలుగురిని పోలీసులు మంగళవారం వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వీరికి మార్చి 11 వరకు రిమాండ్‌ను పొడిగించారు.

అనంతరం పోలీసులు వంశీతో పాటు మరో నలుగురికి వైద్యపరీక్షలు నిర్వహించి జైలుకు తరలించారు. కాగా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ఆయన అనుచరులే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అక్రమ కేసుల పరంపరను కొనసాగిస్తోంది. తాజాగా స్థలం కబ్జా పేరుతో మంగళవారం మరో కేసును గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేశారు.

వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు..

అమరావతి: వైఎస్సార్‌సీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ సిట్ పోలీసులు షాక్ ఇచ్చారు. అతనిపై మరో రెండు కేసులు నమోదు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారం అందించకుండా 128 మంది రైతులను మోసం చేయడంపై కేసు నమోదు చేశారు. అలాగే తెలప్రోలుకు చెందిన శ్రీధర్ రెడ్డి వివాదం సెట్టిల్మెంట్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు భూమిని కబ్జా చేసినందుకు వంశీ ఆయన అనుచరులుపై మరో కేసు నమోదు అయింది. సిట్ ఏర్పాటు తరువాత నిన్న ఒక్క రోజే గన్నవరం నియోజకవర్గంలో వంశీ ఆయన అనుచరులుపై మొత్తం మూడు కేసులు నమోదు నమోదయ్యాయి. వంశీపై నమోదైన కేసుల అన్ని సిట్‌కు ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు.

పోలీసుల విచారణలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ 'అదుర్స్' సినిమా చూపించారు. వంశీనే నిర్మించిన అదుర్స్ సినిమాలో హీరో కొన్ని సందర్భాల్లో 'తెలీదు.. గుర్తులేదు.. మరిచిపోయా' అని సమాధానాలు చెబుతాడు. ఈ డైలాగులనే పోలీసులు అడిగిన ప్రశ్నలకు.. "తెలీదు, గుర్తులేదు, మరచిపోయా" అని జవాబులు ఇచ్చినట్టు సమాచారం. గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న ముదునూరి సత్యవర్ధన్‌ను బెదిరించి, కిడ్నాప్ చేసిన కేసులో ప్రధాన నిందితుడు వల్లభనేని వంశీమోహన్, ఏడో నిందితుడు వెలినేని వెంకట శివరామకృష్ణప్రసాద్, ఎనిమిదో నిందితుడు నిమ్మ లక్ష్మీపతిని విజయవాడ జిల్లా జైలు నుంచి పోలీసులు మంగళవారం ఉదయం కస్టడీకి తీసుకున్నారు. ముందుగా ముగ్గురు నిందితులకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం అక్కడి నుంచి కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. ముగ్గురు నిందితులను విచారించడానికి ముగ్గురు ఏసీపీలు రంగంలోకి దిగారు. వల్లభనేని వంశీని సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్ విచారించారు. శివరామకృష్ణప్రసాద్‌ను ట్రాఫిక్ ఏసీపీ వంశీధర్‌గౌడ్, లక్ష్మీపతిని సీసీఎస్ ఏసీపీ వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. ఒక్కొక్క అధికారి ఒక్కొక్క నిందితుడికి సుమారు 30 ప్రశ్నలు సంధించారు. రెండు గంటల పాటు వారిని విచారించారు. కాగా.. విచారణాధికారి అడిగిన ప్రశ్నలకు కొన్నింటికి మాత్రమే వంశీ సమాధానాలు చెప్పారు. చాలా వాటికి అబద్ధాలు చెప్పారని విచారణాధికారులు భావిస్తున్నా రు. సత్యవర్దన్ తనకు తెలియదని ముందుగా సమాధానమిచ్చారు.

**కస్టడీని రద్దు చేయండి: కోర్టులో మెమో**

మరోవైపు వంశీ మూడు రోజుల కస్టడీని రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మంగళవారం మెమో దాఖలైంది. నిందితుల తరఫు న్యాయవాది తానికొండ చిరంజీవి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఆ మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిందితులను విచారించే ప్రదేశం ముందుగా వారి తరఫున న్యాయవాదులకు తెలియజేయాలని, విచారణ సమయంలో మూడు నుంచి నాలుగుసార్లు నిందితులతో న్యాయవాదులు మాట్లాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విషయాలను దర్యాప్తు అధికారులు తమకు తెలియజేయలేదని, అందువల్ల పోలీసు కస్టడీని రద్దు చేయాలని కోరారు.

**భోజనం వద్దు.. నీళ్లు చాలు**

కాగా పోలీసుల విచారణ సమయంలో ఆహారం ముట్టుకోవడానికి వంశీ ఇష్టపడలేదని తెలిసింది. వంశీని విచారిస్తున్న ఏసీపీ దామోదర్ మధ్యాహ్న సమయంలో భోజనం చేయమని అడిగారు. తాను భోజనం చేయనని వంశీ సమాధానం ఇచ్చారు. ఏసీపీ రెండు, మూడుసార్లు అడిగినా ఆయన ఇదే సమాధానం చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలుమార్లు కాఫీ, టీ తాగుతారా.. అని అడిగినా వద్దని జవాబిచ్చారు. తాగడానికి నీళ్లు మాత్రం ఇవ్వమని కోరారు. మిగిలిన ఇద్దరు నిందితులు భోజనాలు చేశారు. జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు వంశీని గేటు బయటకు తీసుకురాగానే అక్కడే ఉన్న సిబ్బందికి ఆయన 'గుడ్‌మార్నింగ్' చెప్పారు.

## ఆ రెండు పథకాలకు గ్రీన్ సిగ్నల్

**విజయవాడ :** ఏపీ ప్రజలకు మంత్రి నారా లోకేష్ గుడ్ న్యూస్ చెప్పారు. ఏకంగా రెండు పథకాలను అమలు చేసే విషయంపై నారా లోకేష్ శాసనమండలిలో ప్రకటించడం విశేషం. ఎప్పుడెప్పుడా అంటూ ఏపీ ప్రజలు సూపర్ సిక్స్ పథకాల కోసం ఎదురుచూపులు చూస్తున్న సమయంలో, నారా లోకేష్ చేసిన ప్రకటన పెద్ద ఊరట నిచ్చిందని చెప్పవచ్చు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, వైసీపీ విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో లోకేష్ ప్రకటనతో ఆ విమర్శలకు ఫుల్ స్టాప్ పడినట్లే.ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే హామీని గుప్పించి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే దీపం పథకం 2.నీ మినహాయించి మరే పథకం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు సైతం ప్రభుత్వ ప్రకటనల కోసం ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. అయితే ప్రభుత్వం ఏర్పడిన ఉంటేనే వరదలు రావడంతో, ప్రభుత్వ నష్టపోయిన రైతులను ఆదుకుంది. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి, గుంతలు లేని రాష్ట్రంగా గుర్తించబడేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది.ఓ దశలో సీఎం చంద్రబాబు సైతం గత ప్రభుత్వం చేసిన అరాచకంతో ప్రజలకు త్వరగా సూపర్ సిక్స్ పథకాలను అందించలేక పోతున్నామని నిట్టూర్చారు.




**చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో**
**వైభవంగా మహా శివరాత్రి వేడుకలు**
శివ నామ స్మరణతో జ్యోతి లింగార్చన
విశేషపూజలు నిర్వహించిన శిద్దా కుటుంబ సభ్యులు
పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు
4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఆలయం అభివృద్ధే నా ధ్యేయం



**ఆలయ అభివృద్ధి కోసమే ఆలయ ఛైర్మన్**
**పదవి ఆర్యవైశ్యులకు ఇచ్చా**
**మార్కాపురం ఎమ్మెల్యే కందుల**
**కందులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం**
**అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల**
**తెప్పోత్సవం నిర్వహించే కోనేరు పరిశీలన**



మహాశివరాత్రి పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా శైవక్షేత్రాలు కిటకిటలాడుతున్న నేపథ్యంలో దానికి భిన్నంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొదిలిలోని శ్రీ నిర్మమహేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం సందర్శించారు. ఆలయ అభివృద్ధే నా ధ్యేయం అంటూ కితాబునిచ్చారు. ప్రణాళికలను సిద్ధం చేసి ఆలయ అభివృద్ధి బాటలు వేస్తానని చెప్పారు. సహజంగా అన్ని చోట్ల నాయకులు వస్తుంటారు...పూజలు చేసి వెళుతుంటారు....కానీ కందుల మాత్రం పూజలతో పాటు ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారు. పొదిలి శివాలయం సమీపానికి వెళ్ళిన వెంటనే ఆలయ ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు, ధర్మకర్తలు, పూజారులు పూర్ణ కుంభంతో కందుల నారాయణరెడ్డిని ఆలయంలోకి మేళతాళాలతో ప్రత్యేకంగా ఆహ్వానించారు. దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దేవాలయానికి వచ్చిన భక్తులతో ముచ్చటించారు. కొందరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

**ఆలయ అభివృద్ధి కోసమే ఆర్యవైశ్యులకు ఛైర్మన్ పదవినిచ్చా**

శ్రీ నిర్మమహేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి కోసమే ఛైర్మన్ పదవిని ఆర్యవైశ్య సోదరుడైన ఒగ్గు వెంకటరామయ్యకు కట్టబెట్టాను. ఆయన ఆధ్వర్యంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవాలని చెప్పారు. అయితే ఆలయ అభివృద్ధి కోసం తాను దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో మాట్లాడి అధిక నిధులు సాధిస్తానని చెప్పారు. మార్కాపురంలోని చెన్నకేశవస్వామి దేవాలయం తర్వాత అంతటి ప్రాముఖ్యతను పొదిలిలోని శివాలయానికి ఇస్తానన్నారు. ఆర్యవైశ్య మిత్రులు కూడా దేవాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

**ఎన్నికల సమయంలోనే రాజకీయాలు**

తాను ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తానని, ఎన్నికల అనంతరం కులం, మతం, పార్టీ లాంటివి చూడనన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చి నా ఇంటి గడప తొక్కినా వారికి అండగా నిలుస్తానన్నారు. అధికారులను బెదిరించడం, కమిషన్లకు కక్కుర్తిపడడం లాంటివి తనకు తెలియవన్నారు. ప్రతి ఒక్కరూ నేరుగా తనను సంప్రదించి పనులు చేయించుకోవాలన్నారు. తనకు వచ్చిన సమస్య తెలిపిన వారికి సమస్య పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌బాబులు తన పై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం తెప్పోత్సవం నిర్వహించే కోనేరును పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం ఆలయ రథ నిర్మాణ దాత సామంతపూడి నాగేశ్వరరావు కార్యాలయ ఆవరణలో తేనీటి విందు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ప్రతి పాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్





రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, కాటూరి వెంకట నారాయణబాబు, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ఒగ్గు మహేంద్ర, తానికొండ వెంకట్రావు, గోగినేని వెంకట్రావు (తలమల్ల), మండల తెలుగుయువత కార్యదర్శి పోపూరి నరేష్‌బాబు, ముని శ్రీనివాసులు, సామి రాజ, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఉలవా గోపి, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

**ఉత్సవాల సమయంలో దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలు**
**జరగకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా**
**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**
**కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ**

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 26)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రకాశం జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్రిపురాంతకంలోని శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానం, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానములలో ఈ నెల 26వ తేదీ మహాశివరాత్రి మహోత్సవములు, 28.02.2025న రథోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ బుధవారం అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లను భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లా ఎస్పీ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దర్శనానికి విచ్చేసిన భక్తులతో మాట్లాడి అక్కడ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలను సందర్శించి, దర్శనానికి వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని తెలిపారు. దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు కొరకు క్యూ లైన్లు పక్కగా నిర్వహించాలని, ఆలయం లోపల భక్తుల ప్రవేశం, మరల తిరిగి వెళ్లే మార్గాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు క్రమ పద్ధతిలో నిలిపేయాల చూడాలని , ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్రమబద్ధీకరించాలని ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పటిష్టంగా బందోబస్తు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో శివరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ త్రిపురాంతకంలో శివరాత్రి ఉత్సవాలు , రథోత్సవాలు జరుగుతున్నాయని, పండుగ ఉత్సవాలు, ఊరేగింపులు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పూర్తి స్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. శుక్రవారం రథోత్సవం సందర్భంగా రూట్ చెక్ చేసి సిబ్బందికి కీలక సూచనలు ఇవ్వటం జరిగిందని, శాంతిభద్రతలకు విఘాతం కలగ కుండా పోలీసు అధికారులతో క్రమ పద్ధతిన సమీక్ష నిర్వహించామని, ఉత్సవం (తరువాయి 4లో...)



## ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలి

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలి**
**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 26)**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దోర్నాల నుండి శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. బుధవారం దోర్నాలలోని మల్లికార్జున్ నగర్ వద్ద పోలీసులు ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు పోలీసు సిబ్బంది, హైవే పేట్రోలింగ్ వాహనాలు, టోయింగ్ వెహికల్స్, మెకానిక్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇస్కాన్ సంస్థ ఏర్పాటు చేసిన అన్నదాన పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. శివరాత్రి సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన వసతుల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు.

**భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ:**

ఘాట్ రోడ్డు ప్రయాణాలకు నైపుణ్యం కలిగిన డ్రైవర్లను మాత్రమే అనుమతించాలి. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించరాదు. ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయబడింది. రద్దీ సమయాల్లో అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు. భారీ వాహనాల రాకపోకలను నియంత్రించి, వాటికి నిర్దిష్ట సమయాలు కేటాయించబడతాయి. ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయడం జరిగింది.

**ప్రయాణికులకు సూచనలు:**

ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలి. ఘాట్ రోడ్డు ప్రయాణం సందర్భంగా అతి వేగాన్ని, నిర్లక్ష్యాన్ని పూర్తిగా నివారించాలి. అనవసరంగా రోడ్డు పక్కన వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదు. ఘాట్ రోడ్డులో నైపుణ్యం కలిగిన డ్రైవర్లను వెంట తీసుకుని రావాలి. కండిషన్ బాగా ఉన్న వాహనాలు మాత్రమే ఉపయోగించాలి. అధికారుల (తరువాయి 4లో...)





# ఆలయం అభివృద్ధే నా ధ్యేయం















## మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)
పొదిలి శ్రీ నిర్మమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గత 11 సంవత్సరాలుగా శివరాత్రి పర్వదినం సందర్భంగా భావిక వాటర్‌ప్లాంట్ ఆధ్వర్యంలో వుస్తెలమూరి శ్రీధర్‌రెడ్డి నిర్వహించే ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీను, గొలమారి చెన్నారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ముల్లా జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఫ్లెక్సీలను చించేసిన గుర్తు తెలియని వ్యక్తులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)
పొదిలి పట్టణంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన జనసేన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం వివాదాలకు తెరలేపింది. జనసేన పార్టీలో వర్గాలుగా ఏర్పడటంతో తాము సొంతగా ఏర్పాటు చేసుకున్న జనసేన పార్టీ ఫ్లెక్సీలను ఏదో ఒక వర్గంలోని వారే చించి వేసి ఉంటారని భగత్ సింగ్ స్టూడెంట్ యూనియన్ నాయకులు, జనసేన నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున యాదవ్, మదార్ వలిలు ఆరోపించారు. ఈ వ్యవహారం పై జనసేన పార్టీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. జనసేన పార్టీ ఫ్లెక్సీలను చించివేసిన వేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వారు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి, అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)
పొదిలి పట్టణంలోని శ్రీ నిర్మమహేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అన్నా వెంకట రాంబాబులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ మైన్స్ కార్పొరేషన్ డైరక్టర్ కెవి రమణారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీను, గొలమారి చెన్నారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ముల్లా జాకీర్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 26)
శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం, కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల ఆధ్వర్యంలో బుధవారం కంభం మండలం తురిమెళ్ళ గ్రామ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా కనక సురభేశ్వర కోనకు వెళ్లి వచ్చే 3500 మంది భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, సంఘం అధ్యక్షులు, తోట కోటేశ్వరరావు తెలిపారు. తురిమెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్, నారిశెట్టి. వీరమ్మ, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, సూరే ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో, గౌరవాధ్యక్షుడు పులి శ్రీనివాస ప్రసాద్, కురంగి మల్లిఖార్జున, మారాబత్తిని వెంకటేశ్వర్లు, మల్లారపు వెంకటేశ్వర్లు, బెల్లంకొండ కిషోర్ పాల్గొన్నారు.

## చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో

# వైభవంగా మహా శివరాత్రి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 26)
మహా శివరాత్రి పర్వ దినం పండగ పురస్కరించుకొని బుధవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో విశేష హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. శిద్దా పాండురంగారావు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతుల అధ్వర్యంలో ఉదయం మహా శివరాత్రి సందర్భంగా శ్రీ పార్వతి సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారికి మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా లింగార్చన, రుద్ర హోమం నిర్వహించి అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. మహా శివరాత్రి సందర్భంగా హరిహర క్షేత్రం శివ నామ స్మరణతో సాక్ష్యాత్తు కైలాసాన్ని తలపించింది బుధవారం సాయంత్రం మహా శివరాత్రి పర్వదిన సందర్భముగా శ్రీ హరిహర క్షేత్రం నందు వేంచెసి వున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారికి ,శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు ఆలయంలో వేంచేసి వున్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవదేవుని వారి ఆశిస్సులు అందుకున్నారు.రాత్రి శ్రీ హరిహర క్షేత్రంలో ఆలయ అర్చకులు శ్రీ హరికృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన గణపతి పూజ, మండపారాధన, మహన్యశక పఠనం, శతరుద్రీయ (121) రుద్రములతో సుగంధ ద్రవ్య, పంచామృత, ఫల, రస, అభిషేకములు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.రాత్రి స్వామి వారికి జ్యోతిర్లింగార్చన,లింగోద్భవం నిర్వహించారు. తదుపరి,మంగళహారతి, మంత్ర పుష్పము అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితులు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా క్షేత్రం లో వేంచేసి ఉన్న సకల ఆలయాలు విశేష పూలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీ శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందచేసారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ, హరి వెంకట కుమారాచార్యలు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు. శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు.



## ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలి

సూచనలను గౌరవించి, సహకారం అందించాలి. ప్రయాణికులకు ట్రాఫిక్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని, ట్రాఫిక్ నియంత్రణ కోసం సంబంధిత అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని, పండుగను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె నాగేశ్వరరావు, మార్కాపురం డిఎస్పి నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వైపాలెం సీఐ ప్రభాకర్‌రావు, మార్కాపురం సిఐ సుబ్బారావు, దోర్నాల ఎస్ఐ మహేష్, రాచర్ల ఎస్ఐ కోటేశ్వరరావు, మార్కాపురం టౌన్ ఎస్ఐ సైదులు, సిబ్బంది ఉన్నారు.





## త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

జరిగే ప్రాంతంలో అసాంఘిక చర్యలకు అవకాశం లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని, దర్శనం మరియు రథోత్సవం సమయంలో భక్తులు, తోపులాటలు లేకుండా పండగ వాతావరణంలో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. దేవాలయం వద్ద ,రథోత్సవం జరిగే ప్రాంతంలో సిసి కెమెరాల,డ్రోన్ కెమెరా నిఘా ఏర్పాటు చేసేమన్నారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, త్రిపురాంతకం సిఐ అసన్, డిసిఆర్బీ దేవప్రభాకర్, త్రిపురాంతకం ఎస్సై శివబసవరాజు , సిబ్బంది ఉన్నారు.








# బాలకోటయ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 26)
మండలంలోని కరేడు పంచాయతీలోని బాల కోటయ్య సంఘం లో మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని బాలకోటయ్య స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ముందుగా ఆలయ నిర్వాహకులు, వేద పండితులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున బాలకోటయ్య స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు.. రాబోయే రోజుల్లో నియోజకవర్గం సుభిక్షంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కరేడు టిడిపి నాయకులు పోలు బోయిన శ్రీనివాసులు, మెట్ట శ్రీనివాసులురెడ్డి అలగాయపాలెం రెడ్డిపాలెం చెందిన కోమట్ల వెంకటరామిరెడ్డి, కోమట్ల శ్రీనివాసరెడ్డి, ద్వారం తిరుమల, గుమ్మడి శీను, పెల్లేటి వెంకటరామిరెడ్డి, పాదాల నాగరాజు, బంగారురెడ్డి, పోలిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే ఇంటూరిని ఆహ్వానించిన టీడీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 26)
మండలంలోని కరేడు పంచాయతీ అలగాయపాలెం రెడ్డి పాలెం కు చెందిన టిడిపి నాయకులు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వగృహంలో ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. బాలకోటయ్య సంఘంలోని మహాశివరాత్రి మహోత్సవాల్లో పాల్గొనుటకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అలగాయపాలెం రెడ్డిపాలెం టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, కోమట్ల శ్రీనివాసులరెడ్డి, ద్వారం తిరుమల రెడ్డి, గుమ్మడి శీను, పెల్లేటి వెంకటరామిరెడ్డి, పాదాల నాగరాజు, గొట్టి రాము, కోమట్ల మహేష్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో మహాశివరాత్రి వేడుకలు

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
### శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ లో
### రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో మహాశివరాత్రి
### అన్ని శైవ క్షేత్రాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట
### మూలపేట మూలస్థానేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 26)
రాష్ట్రవ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక శోభతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నెల్లూరు ములాపేటలోని శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి దాదాపు 30 శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహాశివరాత్రి ఘనంగా నిర్వహిస్తూ ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శివరాత్రిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఆలయంలో కూడా సామాన్య భక్తులకి పెద్దపీట వేసి వారందరికీ కూడా పరమ శివుని దర్శనం ఆశీస్సులు కలిగే విధంగా అధికారులు, పాలకవర్గాలు దర్శన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో ప్రతి ఆలయంలో భక్తి భావం పరవశించి పోతుంది. ఎక్కడ కూడా ఎటువంటి అవాంతరం ఘటనలు జరగకుండా జిల్లా స్థాయి అధికారి మొదలు అందరు అధికారులు స్వామి వారి సేవలో నిమగ్నమై ఉన్నారు.. అదే క్రమం లో లక్షలాదిగా ఇవాళ జన సమూహం కాలి నడకన భక్తులు కొండలు ఎక్కి దైవ దర్శనం కోసం వస్తున్నారన్నారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ క్షేత్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించి ప్రభుత్వ లాంఛనాలతో వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రజలందరిపై ఆ పరమశివుని ఆశీస్సులు మెండుగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా మహాదేవుడిని ప్రార్థించినట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శాసనమండలిలో కూటమి ప్రభుత్వ సభ్యుల తీరు బాధాకరం

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 26)**

వైస్ ఛాన్స్‌లర్ల రాజీనామాలపై కూటమి ప్రభుత్వ కుట్రలను ఆధారాలతో సహా నెల్లూరులో జరిగిన పాత్రికేయ సమావేశంలో బహిర్గతం చేశారు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శాసనమండలిలో విద్యారంగ సమస్యలపై.. ప్రస్తావించగా కూటమి ప్రభుత్వ సభ్యులు మూకుమ్మడిగా తమపై దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. శాసనమండలిలో కూటమి ప్రభుత్వ సభ్యుల తీరు బాధాకరమన్నారు. తమపై ఎలాంటి దాడులు చేసిన.. ప్రజా సమస్యలపై గళమెత్తడంలో వైసీపీ ఎప్పటికీ వెనకడుగు వేయదని తెలిపారు. అలాగే తాను టీచర్ ఎమ్మెల్సీగా.. విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించడంలో ఎక్కడ వెనక్కు తగ్గేది లేదన్నారు. రాజ్యాంగబద్ధమైన వైస్ ఛాన్సర్ల వ్యవస్థలో కూటమి ప్రభుత్వం వేలు పెట్టి ఉన్నత విద్యా మండలి విలువలను, బజార్లో పెట్టిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే 17 మంది వైస్ ఛాన్స్‌లర్లను బెదిరించి ఒత్తిడి చేసి వారి చేత రాజీనామాలు చేయించారని అన్నారు. రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో నియమించే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌లను అర్ధాంతరంగా తొలగించడం మంటే.. ఉన్నత విద్యా వ్యవస్థను అపహాస్యం చేయడమేనన్నారు. ఈ విషయంపై శాసనమండలిలో తాను మంత్రి నారా లోకేష్ ను ప్రశ్నించినప్పుడు.. నాపై టిడిపి సభ్యులు దాడి చేసే ప్రయత్నం చేశారని అన్నారు. నేను బయట పెట్టిన విషయాలపై.. ఆధారాలు చూపాలని.. మంత్రి లోకేష్ అడిగారని అన్నారు. ఈ రోజు అందుకు సంబంధించిన ఆధారాలను ఈ సమావేశం ద్వారా బయటపెడుతున్నామని తెలిపారు. వైస్ ఛాన్సర్లను బెదిరించడం.. వారిపై దాడి చేసే ప్రయత్నం చేయడం వంటి వాటికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. వైస్ ఛాన్సులర్లు తమ పదవులకు రాజీనామాలు చేసే సమయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్.. ఆదేశాల మేరకే తాము రాజీనామా చేస్తున్నట్లు తెలియజేసిన లేఖలను విడుదల చేశారు. వైస్ ఛాన్సర్ల పై దాడి, విసీలపై రాజీనామాల ఒత్తిడి.. అంటూ పత్రికల్లో వచ్చిన కథనాల పేపర్ కటింగ్ లు, మిగిలిన ఆధారాలన్నిటిని మీడియాకు అందజేశారు. వైస్ ఛాన్స్‌లర్లపై కూటమి ప్రభుత్వం చేసిన బెదిరింపులకు.. ఇదే ప్రత్యక్ష సాక్షాలన్నారు. రేపు శాసనమండలిలో మండలి చైర్మన్‌కు ఈ ఆధారాలు అందజేసి జ్యుడీషియరి విచారణ జరిపించాలని కోరుతామన్నారు.

# సంగమేశ్వరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

## సిపిఎం డిమాండ్

### నాలుగు మండలాల రైతాంగాన్ని ప్రజల్ని ఆదుకోండి
### పాడి పరిశ్రమను ప్రోత్సహించండి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 26)**

మండలంలోని చెన్నుపాడు సమీపంలో ఉన్న పోతుల చెంచురామయ్య ప్రాజెక్టు దగ్గర బుధవారం సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్ కె. మాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా సంగమేశ్వరంప్రాజెక్టు అవసరమైన నిధులు కోట్లు కేటాయించి నాలుగు మండలాల ప్రజలను, రైతులని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె.మాబు అన్నారు 2009వ సంవత్సరం ప్రారంభించినసంగమేశ్వరం ప్రాజెక్టు 50 కోట్ల 50 లక్షలు అంచనా తో ప్రారంభమై 200 కోట్ల పైగా పెరిగింది. పనులు ప్రాజెక్టు కరకట్ల వరకే పరిమితమైనాయి .పర్చూరు వారి పాలెం దగ్గర ఉన్న రాకపోకలకు బ్రిడ్జి నిర్మాణం చేయవలసి ఉన్నది, గేట్లు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నది. లాభదాయకమైనటువంటి కరకట్ల వరకే కాంట్రాక్టర్లు పరిమితమై పూర్తి చేసారు. చేయవలసినటువంటి నష్టం వచ్చేటటువంటి పనులు మాత్రం పూర్తిగా జరిగినది దీనివలన ప్రాజెక్టు ఆగిపోవడం జరిగినది.సంగమేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి అమల్లోకి వచ్చినట్లయితే పదివేల ఎకరాలు భూమి సాగు చేసుకోవటానికి అంతర్గత జలాలు పెరగడానికి వివిధ చెరువులు నింపుకోవడానికి నాలుగు మండలాల ప్రజలు రైతులు అభివృద్ధి చెందటానికి అవకాశం ఉన్నది.కానీ ప్రభుత్వాలు వస్తూ ఉన్నాయి పోతూ ఉన్నాయి సంగమేశ్వరం ప్రాజెక్టు పనులు అక్కడే ఉన్నాయి ప్రజా ప్రతినిధులారా ఆలోచించండి. సంగమేశ్వరుని ప్రతి సంవత్సరం దర్శించుకుంటారు కానీ ప్రాజెక్టు వైపు చూడరు ఈ బడ్జెట్ సమావేశంలో అవసరమైన నిధులు కోట్లు కేటాయించి సంగమేశ్వర ప్రాజెక్టుని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తారని మేము విజ్ఞప్తి చేస్తా ఉన్నాం.ఈ సందర్భంగా సిపిఎం ప్రతినిధి బృందం ప్రాజెక్ట్ ని సందర్శించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టంగుటూరి రాము, గంటెనపల్లి శ్రీనివాసులు, మోజస్, వెజండ్ల సింగయ్య, మల్లెల కొండయ్య, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, కేజీ మస్తాన్,గడ్డం వందనం,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..

# రాజుపాలెం శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 26)**

మండలంలోని పలు శైవ క్షేత్రాలను ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీని బాలకోటయ్య సంఘంలో జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉలవపాడు పంచాయతీలోని కే రాజుపాలెం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ పార్వతీ సమేత భీమా లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన్నేటికోట పంచాయతీలోని శ్రీ గంగా పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ముందుగా ఆలయ నిర్వాహకులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కూటమి నేతలు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవ, ఫేర్వెల్ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 26)**

ఉలవపాడు మండల పరిధిలోని భీమవరం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బుధవారం ప్రధానోపాధ్యాయుడు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలతో పాటు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు వీడ్కోలు సభను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం బండి సుబ్బారావు పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో పదో తరగతి కీలకమైన మెట్టు అని, దానిని మంచి మార్కులతో అధిగమించడం ద్వారా జీవితంలో ముందుకు వెళ్లడానికి కావలసిన ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అలాగే మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను, కలలను నెరవేర్చాలని అందుకుగాను నిరంతరం కష్టపడి చదివి మంచి కెరీర్‌తో మీ జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని కోరారు. మేడికొండ భాస్కర్ మాట్లాడుతూ విద్య అనే ఆయుధం ద్వారానే మన జీవితాల్లోని బాధలను నిరాశ నిస్పృహలను అధిగమించి జీవితాన్ని వెలుగుతో నింపుకోవడం సాధ్యమవుతుందని, అలాగే మన అభివృద్ధితో పాటు సమాజం యొక్క అభివృద్ధి కూడా మనతో ముడిపడి ఉంటుందన్నారు. అంతిమంగా ఈ దేశ అభివృద్ధిలో మీరు మీ వంతు పాత్ర నిర్వహించాలని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకోసం నిరంతరం శ్రమించాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ తమ సబ్జెక్టులలో విజయం సాధించడానికి కావలసిన మెళకువలు విద్యార్థులకు సూచించారు. అనంతరం భీమవరం గ్రామ పెద్దలు చలపతి పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ ,ప్రసాద్,హనుక్ అభిషేక్, మస్తాన్ వలి, హేమలత మేడం, చిట్టిబాబు, సబ్బరావు, సిబ్బంది హనుమంతరావు ,బుజ్జియ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.






# నిర్మమహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)**

పొదిలి నిర్మమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రముఖ కాంంట్రాక్టర్ పల్లెర్ల వెంకట సుబ్బారెడ్డి సతీమణి వసుంధర లు బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డికి రూ.51,116లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివరాత్రి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 26)**

మండలంలోని ముప్పలపాడు గ్రామంలో వెలసిన శ్రీ బాలా త్రిపురసుందరి సమేత సంగమేశ్వర స్వామి వారి దేవస్థానంలో, వీరారాంపురంలో వెలసిన శ్రీ శ్రీ రాజ శ్యా మలాంబ సమేత ఓంకారేశ్వర దేవస్థానంలో బుధవారం తెల్లవారు జాము నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు తమ కోరికలు నెరవేరినందుకు స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్న సంతర్పణ జరిపారు. ఆలయంలో భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు చెల్లించుకున్నారు. స్వామి వారి లింగోద్భవ కాలంలో అభిషేకాలు నిర్వహించారని ఆలయ పూజారులు తెలిపారు. ఆలయ పూజారి శివరాత్రి మహత్యం గురించి ఇర్లపాటి రాంబాబు తెలిపారు. నందనవనంలో వెలసిన మల్లప్ప స్వామి దేవస్థానంలో ఘనంగా శివరాత్రి వేడుకలు జరిగాయి.

# భక్తులకు మజ్జిగ పంపిణీ




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 26)**

మండలంలోని మన్నేటికోట గ్రామంలోని శ్రీఅమరలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివరాత్రి సందర్భంగా ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు, ఉప కార్యదర్శి దివ్యానందగుప్త, మరియు కమిటీ సభ్యులు వక్కలగడ్డ (మణికంఠ)అయ్యప్ప, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పొన్నూరు పావని వారి కమిటీ సభ్యుల అందరి సహకారంతో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

# బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఆకుపాటి





**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 26)**

దుత్తలూరు కొండపై వెలసి ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి శివాలయం దర్శనం మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డితో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి ఇరువురు కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# నిర్మ మహేశ్వరస్వామి ఆలయంలో కూటమి నేతల పూజలు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)
మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పొదిలి సుప్రసిద్ధ నిర్మ మహేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు గునుపూడి భాస్కర్, దేవస్థాన ప్రతిపాదిత చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మండల తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు మీగడ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న దేవస్థాన కోనేరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, పొదిలి పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, నేలటూరి దిబ్బారెడ్డి, దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు

## శివ నామంతో మార్మోగిన ఆలయం









(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 26)
మండలంలోని చెన్నుపాడు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ గంగా సర్వ మంగళంభ సమేత సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ఓం నమశ్శివాయ, ఓం నమశ్శివాయ అంటూ శివ నామంతో భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు. మహాగణపతి పూజ , రుద్ర హెూమం, బలిహరణ, ప్రత్యేక అభిషేకాలు, రాత్రి 12 గంటలకు లంగోద్భవ కాలం నందు శ్రీ స్వామివారికి అభిషేకం, స్వామివారి కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దంపతులు సతీసమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ సంగమేశ్వర ఆశీస్సులు తీసుకున్నారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది పడకుండా అన్నదాన సత్రంలో భోజన వసతులు కల్పించారు.



# గురుకులంలో బాలలపై వెట్టిచాకిరీ మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలి

## జిల్లా యంత్రాంగాన్ని కోరిన రాష్ట్ర బాలల హక్కుల కమీషన్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 26)
నెల్లూరు జిల్లాలో ఉన్న గండిపాలెం గురుకుల పాఠశాలకు సంబంధించి కొన్ని పిల్లల తోటి పనులు చేపిస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పరాజ్ అని కొన్ని పత్రికల్లో వార్తలు విద్యార్థులతో వెట్టిచాకిరి అనే వీడియోలు కూడా వైరల్ అవుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు కూడా మాకు ఫిర్యాదు చేశారు. దీని మీద రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ స్పందించింది ఇటువంటి పనులు చేపించడం, పిల్లలతో వెట్టిచాకిరి చేపించడం, గురుకుల పాఠశాలల్లో ఉన్నటువంటి సిబ్బంది పనులు చేయాలి. అక్కడ వాటర్ కానివ్వండి,అలాగే వాళ్ళకి క్లీనింగ్ ఇవన్నీ కూడా వాళ్ళు చేయాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో పిల్లలతో పనులు చేపిస్తున్నారు. పిల్లల్ని ఇబ్బందులు గురిచేస్తున్నారని, మాకు పేరెంట్స్ నుంచి కూడా కంప్లైంట్ వచ్చింది. అందుకని ఎక్కడా కూడా గురుకుల పాఠశాలల్లో కానీ కస్తూర్బా స్కూల్స్, మోడల్ స్కూల్స్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్‌లో వున్న పిల్లలతో పని చేపించడం అనేది చట్ట రీత్యా నేరమన్నారు. బాలల న్యాయ చట్టం 2015నకు విఘాతం కలిగిస్తుందని, ఎక్కడైనా పిల్లలతో పనులు చేపించడం వాళ్ళు చదువు కోవడానికి వచ్చారు. బడుగు ,బలహీన వర్గాల నుండి వచ్చిన పిల్లలు వాళ్ళు వాళ్ళ పెటర్న్ కూడా. అక్కడ ఉన్న సిబ్బంది చేయాల్సిన అవసరం ఉంటుంది. వాళ్ళు కేవలం చదువుకుంటారు అక్కడ ఉండి హాస్టల్లో వసతి పొందుతూ అన్ని సౌకర్యాలు ఈరోజు గవర్నమెంట్ అన్ని ఫెసిలిటీ ఏర్పాటు చేసింది . అలాగే వాళ్ళకి ఫుడ్ మెనూ ప్రకారం ఫూడ్ పెట్టాల్సిన అవసరం ఉంది. కొన్ని రెసిడెన్షియల్ స్కూల్‌లో, గురుకులంలో మెనూ కూడా డియేట్ అవుతున్న సందర్భాలు కూడా ఉన్నవి అని మాకు కోకొల్లలుగా ఫిర్యాదులు వస్తున్నాయని, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ స్పందించింది. సభ్యురాలు బత్తుల పద్మావతి మాట్లాడుతూ ఎవరైన పిల్లల మీద మాన్ హాండిలింగ్ చేపించినా, చపాతీలు, పూరీలు చేపించినా, పిల్లలతో వాష్‌రూం శుభ్రం చేపించిన, వాటర్ పట్టించినా, ఇలాంటివి ఏమైనా సరే జేజే యాక్ట్‌కు వ్యతిరేఖమైన కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీద శాఖాపరమైన, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రెసిడెన్షియల్ స్కూల్ కు సంబంధించిన జిల్లా బాలల సంక్షేమ కమిటీ వారు,జిల్లా బాలల సంరక్షణ విభాగము యంత్రాగం ఎంక్వయిరీ వెళ్ళారు. గురుకులం అధికారులపై ఎంక్వయిరీకి వేసి మూడు రోజుల్లో మాకు నివేదిక సమర్పించాల్సిందిగా జిల్లా అధికారులను అలాగే జిల్లా కలెక్టర్‌ని కూడా బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ అప్పారావు, సభ్యురాలు బి.పద్మ వతి కోరారు. ఈ నివేదిక తీసుకొని వాళ్ళ పిల్లల మీద ఎవరైతే ఉల్లంఘనలకు పాల్పడినా వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్రికాముఖంగా తెలిపారు.

# మజ్జిగ పంపిణీ చేసిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)
మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీ పార్వతీ సమేత నిర్మ మహేశ్వర దేవస్థానం నందు బుధవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గునుపూడి చెంచు సుబ్బారావు, ఆవులూరి యలమంద, తానికొండ వెంకట్రావు, సామంతపూడి నాగేశ్వరరావు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీను, కె యల్లమందారెడ్డి, సామి రాజా, గొలమారి చెన్నారెడ్డి, ముప్వల పార్థసారథి, బండి అశోక్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.









# శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 26)
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మనుబోలు సమీపంలోని నదీసంగమ ప్రాంతంలో కొలువైయున్న శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించారు. శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మొదట సోమిరెడ్డికి సంప్రదాయ స్వాగతం పలికి ఆలయ మర్యాదల ప్రకారం సత్కరించారు అర్చకులు.సంగమేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా పరమేశ్వరుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు.

# జమ్మలపాలెం పంచముఖేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 26)
మహాశివరాత్రి సందర్భంగా ప్రకాశం జిల్లా జమ్ములపాలెంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం జమ్మలపాలెం పంచముఖేశ్వర స్వామి ఆలయంలో 1,116 శివలింగాలకు జరిగే ప్రత్యేక పూజలలో పాల్గొన్నేందుకు జిల్లా నలుమూల నుండి వచ్చిన భక్తులకు ఒంగోలు ఐక్యత వెల్ఫేర్ సోసైటి సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఏటా మహాశివరాత్రి రోజున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం వీరికి ఆనవాయతీగా వస్తుంది. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు 1,500 నుండి 2,000 మంది ప్రజలు వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులకు మహా అన్నదానం అందించడం మాత్రమే కాదు, స్వచ్ఛంద సేవకుల చేతుల ద్వారా ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని ఐక్యత వెల్ఫేర్ సోసైటి నిర్వహుకులు రవి తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమనికి భక్తులకు సౌకర్యాలు, ఇతర సౌకర్యాలను అందించడం కోసం విస్తృతమైన ఏర్పాట్లును నిర్వహుకులు చేశారు. మహాశివరాత్రి పూజలు జరుపుకోవడానిక వచ్చే వేలాది మంది ఆధ్యాత్మిక సాధకులకు సోసైటి సభ్యులతో పాటు బోడపాటి శేషారావు,వేమూరి వెంకట శేషారావుల కుటుంబ సభ్యులు తన సేవలను అందిస్తున్నారు.






## శివ క్షేత్రాలలో పూజలు నిర్వహించిన

# చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 26)
మహాశివరాత్రి పండుగ సందర్భంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ త్రిపురాంతకం మండల కేంద్రంలోని వలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి స్వామివారిని దర్శించుకుని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ,ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా వివిధ అన్నదాన సత్రాలను సందర్శించి అభినందనలు తెలిపారు. అనంతరం సత్రం పెద్దలు ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు పూలమాలవేసి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







షణ్ముఖ వెలుగు
ePaper www.shanmukhavelugu.com


# శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు













**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 26)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలు సంతపేటలోని చతుర్ముఖ ద్వారా శివాలయంగా పేరుగాంచిన శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహా శివరాత్రి పర్వదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రముఖ వేద పురోహితులు బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి అర్చకత్వంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు వారి సతీమణి నాగ సత్య లత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన చండీ, రుద్ర యాగంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారి పూజా కార్యక్రమాలను చేపట్టారు, ఆలయంలో కొలువుదీరిన స్వామివారిని దర్శించేందుకు తరలి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. ఈ సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామి వారి దర్శించుకున్న భక్తులు తన్మయత్వంతో ఆనందా అనుభూతిని పొందారు. ఆలయంలో జరిగిన కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అలహరి చెంచలరావు పర్యవేక్షించారు.

# శివ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 26)**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం మండలంలోని కేతగుడిపి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కేదారేశ్వరస్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం నృత్య రూపకాలను వీక్షించి వారిని అభినందించారు. గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం మార్కాపురం మండలంలో తిప్పాయపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీ మునీశ్వర స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఎడ్ల పందాలను ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొని అందర్నీ ఉత్సాహపరిచారు.






# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి



- భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు
- రథోత్సవం సందర్భంగా అదనపు పారిశుధ్య కార్మికుల ఏర్పాటు
- పట్టణంలో మూడు డివిజన్లు ఏర్పాటు - ప్రతి డివిజన్‌కు 18 మంది సిబ్బంది

వివరాలు వెల్లడించిన నగర శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)**

పొదిలి పట్టణంలో గురువారం అత్యంత వైభవంగా రథోత్సవం జరుగుతున్న సందర్భంగా వేలాది మంది భక్తులు హాజరుకానున్నారు. దీంతో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు శానిటరి ఇన్స్పెక్టర్ మారుతీరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అన్నదాన వితరణ చేశారు. భక్తులు కొన్ని నియమాలు పాటించాలని సూచించారు. అన్నదాన ఏర్పాట్లతో పాటు వారు తిన్న తరువాత ప్లేట్‌లు వేయడానికి ప్రత్యేకంగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రథోత్సవం తిలకించే భక్తులకు అసౌకర్యం కలగకుండా రథోత్సవం జరిగే ప్రాంతాలలో మూడు డివిజన్లు ఏర్పాటు చేసి, ప్రతి చోట 18 మంది కార్మికులు, మేస్త్రి సాయంతో పారిశుధ్య పనులు పర్యవేక్షించనున్నట్లు ఆయన తెలిపారు. శానిటేషన్ పరంగా ఏదైన ఇబ్బందులు తలత్తిత్తే నగర కమీషనర్ లేదా శానిటరి ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు. భక్తులందరు ఎక్కడిపడితే అక్కడ చెత్తవేయకుండ డస్ట్ బిన్లలో వేయాలని ఆయన కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని సంతోషంగా స్వామివారిని దర్శించుకోవాలని మారుతీరావు కోరారు.




## అమరలింగేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బుర్రా పూజలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 26)**

మండలంలోని మన్నేటికోట గ్రామంలో వేంచేసిన శ్రీ అమరలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివరాత్రి సందర్భంగా దర్శన నిమిత్తం పాల్గొన్నారు మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్. ఈ పూజా కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేవూరు శ్రీనివాస్ మూర్తి, ఉలవపాడు మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు, ఉలవపాడు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కల్లూరు గ్రామ పంచాయతీలో మహాశివరాత్రి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, ఫిబ్రవరి 26)**

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం కల్లూరు గ్రామంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు కల్లూరు గ్రామస్తులు అందరూ కలిసి ఘనంగా జరిపారు. కల్లూరు లో ఉన్న శివాలయం దగ్గరకు చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలందరూ శివుణ్ణి వేడుకున్నారు. హిందూ పండుగలో మహాశివరాత్రి ఒకటి ఫాల్గుణ మాసం కృష్ణపక్ష చతుర్ధశి నాడు మహాశివరాత్రి వస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26వ మహాశివరాత్రి జరుపుకుంటున్నారు. ఈ రోజున శివ భక్తులు ఆచారాలతో శివుడిని పూజిస్తారు శివయ్య అభిషేక ప్రియుడు అందుకే మహాశివరాత్రి వేల శివుడునీ స్మరించుకుంటూ ప్రాదోష వ్రతం వేల శివయ్యకు ప్రత్యేక పూజలు చేయడం వల్ల రాత్రంతా జాగారం చేయడం వల్ల ఉపవాస దీక్ష పాటించడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయని పండితులు చెబుతారు. కల్లూరు గ్రామస్తులు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ప్రజలు అందరూ కలిసి కల్లూరు శివుని గుడి దగ్గర అన్నదానాలు జరిగాయి.

## కాకుటూరు సమీపంలోని శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 26)**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం వెంకటాచలం మండలం కాకుటూరు సమీపంలోని అడవిలో శివాలయంను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సందర్శించారు. ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వహస్తాలతో శ్రీ అభయలింగేశ్వర స్వామికి అభిషేకం చేశారు. అడవిలో శివాలయానికి వేలాది మంది భక్తులు రావడం ఆనందదాయకమన్నారు. 20 వేల మందికి పైగా భక్తులకు అన్నదానం చేయడం పై నిర్వాహక కమిటీకి అభినందనలు తెలిపారు. భక్తులకు స్వహస్తాలతో అభిషేకాలు చేసే అవకాశం కల్పించడం గొప్ప విషయమని ప్రశంసించారు. శ్రీ దుర్గాదేవి సమేత అభయలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## శివాలయంలో పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష ప్రత్యేక పూజలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 26)**

పొదిలి శివాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ లు ఆమెకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు ఆలయ పూజారి నుంచి అందుకున్నారు. తదనంతరం ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్యలు న్యాయమూర్తికి పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సత్కరించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com